# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 204 | వరంగల్ | ఆదివారం, 03 మే 2026 | పేజీలు : 02




కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి 2

# కడియం అంటే ఒక బ్రాండ్ ఇమేజ్

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** ప్రజల భాగస్వామ్యం, ప్రజా ప్రతినిధుల సహకారంతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే సంకల్పంగా ముందుకు వెళ్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని సిరిపురం గార్డెన్స్ లో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల వివరాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు వారికి ఆ సంక్షేమ పథకాలు ఉపయోగపడిన తీరును, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల ద్వారా లబ్ధి పొందుతున్న తీరును సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను ప్రజలకు చేరువ చేసేందుకు ఏర్పాటు చేసిన చక్కని కార్యక్రమం అని తెలిపారు. నిజాయితీగా పని చేస్తూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. తాను 32ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నని ఈ రోజు



కడియం శ్రీహరి అంటే ఉమ్మడి రాష్ట్రంలోనే ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందని,దానికి కారణం వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని నీతి, నిజాయితీగా పని చేయడమే మాత్రమే అని స్పష్టం చేశారు. సర్పంచులు, కౌన్సిలర్లు మీ మీ గ్రామాలలో, వార్డులలో అభివృద్ధి చేసేందుకు పనులు చేసేందుకు నిధులు తీసుకువచ్చే బాధ్యత నాదని నిజాయితీగా అమలు చేసే బాధ్యత మీదని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో, ప్రజా ప్రతినిధుల సహకారంతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నాకున్న ఏకైక సంకల్పం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, వివిధ శాఖల డీఈలు, ఏఈలు, సర్పంచులు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



2

## రైతులు ఇబ్బంది పడొద్దు : కలెక్టర్


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ప్రగతి విద్యా నిలయంలో 2009 10 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, అపూరపంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. పదహారేళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులు ఒక వేదిక మీద కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రగతి విద్యాలయం వ్యవస్థాపకులు వీరమనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత గురువందనంతో సమ్మేళన కార్యక్రమం ప్రారంభించారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు సాదరంగా ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆనాటి ఉపాధ్యాయ బృందం, 200910 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మల్లంపల్లి సర్పంచ్ పోశాల వెంకన్న విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చగా శనివారం సర్పంచ్ వెంకన్న విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ఎల్లయ్య, ఉరుమడ్ల రాజన్న, దిండిగాల వెంకన్న, రాపాక యాకయ్య, టీచర్లు తదితరులు ఉన్నారు.



# వరంగల్ రైతు సభను విజయవంతం చేయాలి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** ఈ నెల 6న వరంగల్ లో నిర్వహించే రైతు సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సిందే రామోజీ TS జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్. కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.రైతుల సమస్యల పరిష్కార కొరకు నిర్వహించే రైతు సభకు రైతులు,కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల మాజీ రైతు కో ర్డినేటర్ దికొండ వెంకటేశ్వర్ రావు, సీనియర్ నాయకులు. అమరేందర్ రెడ్డి,ఆశీఫ్, సతీష్, సన్నకుమార్, సోమని, సోమన్న, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్‌ను పరామర్శించిన రాజయ్య

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండల కేంద్రంలో వార్డు మెంబర్ సురేష్ తల్లి అండాలు పార్థివ దేహాన్ని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సందర్శించారు. వారి స్వగృహానికి వెళ్లిన రాజయ్య, అండాలు భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు పాల్గొని నివాళులర్పించారు.



# రైతులకు ఇబ్బంది పడొద్దు

## రైతులతో ముచ్చటించిన కలెక్టర్

జనగామ, పాలకుర్తి వాణి: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధ్యానం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని చీటూరు, కుందారం గ్రామ పంచాయతీల పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కేంద్రాల్లో జరుగుతోన్న కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించి, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.



## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మే 3న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. శనివారం డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా* నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏబీవీ డిగ్రీ కళాశాలలో (408) మంది, పెంబర్తిలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో (158) మందితో కలిపి మొత్తం (566) మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఘనపూర్ (స్టేషన్), వర్ధన్నపేట ఏసీపీలు, ఇతర పోలీసు అధికారులు, నీట్ సిటీ కోఆర్డినేటర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కొడకండ్ల మండలం పరిధిలోని రేగుల గ్రామపంచాయతీ రంగాపురం గ్రామపంచాయతీల్లో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబానికి చేరవేయడం ప్రతి కాంగ్రెస్ నాయకుడి బాధ్యత అని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ఝాన్సీ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. గ్రామ స్థాయిలో పార్టీ బలపడితేనే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెరుపుల కొమురయ్య , మండల ఇన్‌చార్జి రామచంద్రయ్య , పాలకుర్తి యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్ గ, మాజీ ఎంపీటీసీ కొడకండ్ల టౌన్ అధ్యక్షులు రవీందర్ , విన్నం శ్రీనివాస్ ధర్మారపు బిక్షపతి గారు, దేశగాని నాగరాజు మధుసూదన్, వనం మోహన్, సునీల్ రెడ్డి వల్లబోజు రమేష్, నరేందర్ పవర్ గారు, పనస శ్రీనివాస్, కప్పల రంగయ్య, ఉండబోయిన ఉప్పలయ్య , బెల్లంకొండ సంతోష్, గాజుల సుజాత , దూదిమెట్ల యాకేష్ యాదవ్ గారు, శివకుమార్ , సోమిరెడ్డి , మహేందర్ రెడ్డి , అనిల్ రెడ్డి , యుగేందర్ రెడ్డి , సోషల్ మీడియా నాయకులు శివ గౌడ్, స్థానిక వార్డు సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341